

చింతోని గుంపు గ్రామానికి వెళ్లే దారి

# కొలువులు కొట్టారు...

- పేదరికాన్ని ఎదిరించి సర్కారు ఉద్యోగాలు సాధించిన పేద కుటుంబం ...
- ఒకే కుటుంబంలో పీసీలుగా ముగ్గురు
- ఆనందంలో తల్లిదండ్రులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

బయ్యారం, అక్టోబర్ 8 : తెలంగాణ రాష్ట్రం వస్తే ఏం వస్తుందంటూ విమర్శిస్తున్న వారికి ఓ పేద కుటుంబంలో చోటు చేసుకున్న ఘటన సరైన సమాధానంగా నిలుస్తుంది. తాము పడుతున్న ఇబ్బందులు తమ పిల్లలు పడకూడదని భావించి తల్లిదండ్రులు వారిని ఉన్నత చదువులు చదివించారు. ఇటీవల వెలుబడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఇద్దరు కొడుకులతో పాటు కోడలు ఉద్యోగం సాధించారు. తల్లిదండ్రుల ఆనందంతో పొంగిపోయారు. బయ్యారం మండలం చింతోనిగుంపు గ్రామానికి చెందిన వంగ సోమ నర్సయ్య, మల్లమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేశ్, చిన్న కుమారుడు శివ కుమార్. సోమ నర్సయ్య గొర్రెలు పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన కుమారులిద్దరిని కష్టపడి చదివించాడు. వారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ అర్హత ఉన్న ఉద్యోగాలకు అటెండ్ అయ్యారు. ఇటీవల వెలుబడిన ఫలితాల్లో ఇద్దరు కుమారులు పోలీస్ కానిస్టేబుళ్లుగా కొలువు సాధించారు. పెద్ద కొడుకు మహేశ్ స్పెషల్ ఫోర్స్ కానిస్టేబుల్, చిన్న కొడుకు శివకుమార్ ఎస్ఏఆర్సీటీఎల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. అలాగే చిన్న కొడుకు శివకుమార్ భార్య భార్గవి కూడా ఓపెన్ కేటగిరీలో ఏఆర్ కానిస్టేబుల్‌గా కొలువు సాధించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి ఒకేసారి ఉద్యోగం రావడంతో ఆ కుటుంబం ఆనందం నెలకొంది. తమ గ్రామానికి చెందిన వారు ముగ్గురు పోలీస్ ఉద్యోగం పొందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కాగా సోమ నర్సయ్య పెద్ద కొడుకు మహేశ్ భార్య నవనీత 2018లో వ్యవసాయ విస్తరణ అధికారిగా ఉద్యోగం సాధించింది. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు క్లస్టర్‌లో ఏఈఓగా పని చేస్తున్నది. స్వరాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కుతున్నాయనడానికి ఈ కుటుంబం నిలుస్తున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### పిల్లలను కష్టపడి చదివించాం...

కొడుకులు ప్రయోజకులు కావాలని కాయ కష్టం చేసి చదివించాం.. అనేక ఇబ్బందులు పడ్డాం .. చదువుకున్న కొడుకులు ఉద్యోగ ప్రయత్నంలో ఉండగా పలువురు సూటి పోటి మాటలు అనేవారు. అవమానపడ్డాం.. వారికి ఎప్పుడు కొలువు వస్తాయోననీ ఆశగా ఎదురు చూశాం. మా ఆశ నెరవేరింది .. మా ఇద్దరి కొడుకులు, కోడలకు ఒకేసారి ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇన్ని రోజులు మేము పడ్డ కష్టానికి ఫలితం దక్కింది.


వంగ సోమనర్సయ్య, మల్లమ్మ దంపతులు

### పట్టుదలతో శ్రమించా..



పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలని పట్టుదలతో శ్రమించా.. చిన్నప్పటి నుంచి పోలీస్‌గా ఉద్యోగం చేయాలని ఉండేది. మా అమ్మ నాన్న మా పైనే ఆశలు పెట్టకున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాలని పట్టుదలతో పోలీస్ ఉద్యోగం కోసం శ్రమించా. 2018లో జరిగిన రిక్రూట్‌మెంట్‌లో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం రాలేదు. అప్పటి నుంచి ఎలాగైనా ఉద్యోగం సాధించాలని అనుకున్నా.. సాధించా..

వంగ వహేశ్

### మా అమ్మ కూలీ చేసి చదివించింది..



పోలీస్ శాఖ ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉంది. చిన్నతనంలోనే నాన్న చనిపోయారు. మా అమ్మ సుశీల కూలీ పనులు చేస్తూ నన్ను చదివించింది. ప్రభుత్వ ఉద్యోగం రావాలని చాలా తపన పడేది. గత ఏడాది నాకు మేనత్త కొడుకు శివకుమార్‌తో వివాహం జరిగింది. అయినా నా భర్త, అత్తామామలు నన్ను ఎంతో ప్రోత్సహించేవారు. అందువల్లనే నేను ఈ రోజు ఉద్యోగం సాధించగలిగాను.

వీ భార్గవి (శివకుమార్ భార్య)

### స్వరాష్ట్రంలో ఉద్యోగం దక్కింది..



స్వరాష్ట్రంలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయి.. గతంలో కొద్ది మందికి మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాలు దక్కేవి. మా అమ్మనాన్న రెక్కలు ముక్కలు చేసుకొని చదివించారు. ఫలితంగా మా అన్నయ్య, నేను, నా భార్య ముగ్గురం ఒకేసారి పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సాదించాం. పట్టుదలతో చదివితే కచ్చితంగా లక్ష్యం చేరుకోవచ్చు. సర్కారు కొలువు సాధించొచ్చు. అందుకు నిదర్శనం మా కుటుంబమే.

వంగ శివకుమార్

### పోలీస్ కావాలనుకున్నా..



చిన్ననాటి నుంచి పోలీస్ శాఖలో ఉద్యోగం చేయాలని ఉండేది. ఎంఎస్సీ మ్యాస్ పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నాను.. పోలీస్ రిక్రూట్‌మెంట్ జరిగిన ప్రతి సారి ప్రయత్నిస్తున్నా.. 2016, 20 18 రెండుసార్లు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగం సాధించలేకపోయినా నిరాశ చెందలేదు. పోలీస్ ఉద్యోగంపై ఉన్న మక్కువతో ఈసారి ఎలాగైనా సాధించాలని పట్టుదలతో ప్రయత్నించా. ఇటీవల వెలుబడిన ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందా.. అనేక ఏండ్లుగా తపించిన నా కల నెరవేరింది.

– ఎం సునీల్‌రెడ్డి, బయ్యారం




## మారిన మార్జాలం!

కథ



**ఒక చెట్టుపై** పిచ్చుక గూడుకట్టుకొని, తన పిల్లలతో నివాసం ఉన్నది. అదే చెట్టుతొర్రలో ఒక ఉడుత ఉండేది. అవి రెండూ మంచి నేస్తాలు. ఒకరోజు అక్కడికి ఒక పిల్లి వచ్చింది. పిచ్చుక పిల్లలను తినాలని పథకం పన్నింది. ముందుగా ఉడుతతో తియ్యని మాటలు చెబుతూ, స్నేహం చేస్తానని అన్నది. అప్పుడు ఉడుత.. ''నీ స్నేహం గురించి మొదట పిచ్చుకను అడుగు!'' అని చెప్పింది. పిల్లి వెళ్లి పిచ్చుకను అడిగితే.. అది ఒప్పుకోలేదు. పిల్లి మళ్లీ వెళ్లి ఉడుతను బతిమాలింది. ''నేను పిల్లినైనంత మాత్రాన మీకు అపకారం చేస్తానా? కొన్ని రోజులు నాతో స్నేహం చేస్తే మీకే నా గుణం తెలిసిపోతుంది. ఆ తర్వాత నచ్చకుంటే నేనే వెళ్లిపోతాను'' అని అన్నది. ఆ మాటలకు ఉడుత కరిగిపోయింది. పిచ్చుకను సమదాయించి, పిల్లితో స్నేహానికి ఒప్పించింది. తన పథకం ఫలించినందుకు పిల్లి ఎంతో సంతోషించింది. 'పిచ్చుక పిల్లలను ఎప్పుడు తిందామా!?' అని ఎదురుచూస్తూ ఉన్నది. ఇంతలో అక్కడికి ఒక పాము వచ్చి.. పిచ్చుక పిల్లలను తినడానికి చెట్టు ఎక్కబోయింది. ఆ సమయంలో అక్కడ తల్లి పిచ్చుక, ఉడుత లేవు. ఆహారం కోసం బయటికి వెళ్లాయి. అప్పటిదాకా బయట తిరిగి.. అప్పుడే చెట్టు దగ్గరికి వచ్చింది పిల్లి. పిచ్చుక పిల్లల కోసం చెట్టు పైకి ఎక్కుతున్న పామును చూసింది. తన ఆహారం తినేందుకు ప్రయత్నిస్తున్న పాముపై దానికి విపరీతమైన కోపం వచ్చింది. అందుకే, పాముతో భీకరంగా పోరాడింది. దాంతో పాము భయపడి పారిపోయింది. కానీ, పిల్లి మాత్రం గాయపడ్డది. అవి పోట్లాడుకుంటున్నప్పుడే.. పిచ్చుక, ఉడుత అక్కడికి వచ్చాయి. తన పిల్లల కోసం పిల్లి చేసిన ఉపకారాన్ని కొనియాడింది పిచ్చుక. పిల్లిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమించమని అడిగింది. పిచ్చుక మాటలకు పిల్లి ఎంతో పొంగిపోయింది. దాని మనసు కరిగి.. తన ప్రవర్తనే మారిపోయింది. 'ఇప్పటి నుంచి మిత్రధర్మం పాటిస్తాను. పిచ్చుక పిల్లలకు అపకారం చేయను' అని మనసులోనే గట్టిగా నిర్ణయించుకున్నది. నాటి నుంచి పిచ్చుక, ఉడుత, వాటి పిల్లలకు ఏ ఆపదా రాకుండా కాపాడుతూ వచ్చింది.

**నీతి :** మిత్రులకు ఉపకారం చేస్తే.. ఆ స్నేహం మరింత బలపడుతుంది.


- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య

### దారి చూపండి

పైన ఉన్న బుల్లి కుందేలు.. ఆ క్యారెట్లన్నీ తినుకుంటూ, తల్లిని చేరే దారి చూపండి.



### కనుక్కోండి



పైన ఉన్న కుక్క బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.

### చెప్పుకోండి



1. భారత అత్యున్నత పౌర పురస్కారం ఏది?
2. 'ది లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' ఏ దేశంలో ఉన్నది?
3. కోడిగుడ్డు తెల్లసొనలో ఉండే ప్రొటీన్ ఏది?

### చిటి హ్యాండ్స్





సీహెచ్. మధుప్రియ
రాయిలాపూర్.

### పదసృష్టి



కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

**Private**

Ex : Rat

### టంగ్ ట్విస్టర్స్



Fresh French fried fly fritters.

### పెద్దల మాట

బలంగా పోరాటం చేయకపోయినా, ధైర్యంగా సవాళ్లను స్వీకరించకపోయినా సగం అపజయం పొందినట్టే.

**- నేతాజీ సుభాష్ చంద్రబోస్**



### ఆ పదమేంటి?



| C | | E |
|---|---|---|
| | K | |
| | N | |
| I | | H |

| C | | | | | | |
|---|---|---|---|---|---|---|

**జవాబులు :**
చెప్పుకోండి : 1. భారతరత్న 2. ఇటలీ 3. అల్బుమిన్
ఆ పదమేంటి? : CHICKEN

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com